


నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 25, నవంబర్ 2023 | పేజీలు: 04


# దేశాన్ని లూటీ చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీ..

- తొర్రూర్ కాంగ్రెస్ విజయభేరి సభలో కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి
- ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులకు తగిన బుద్ధిచెప్పాలి..
- మాజీ ఎంపీ పొంగులేటి

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)–నవంబరు 24:

**బీజేపీ బీఆర్ఎస్ పార్టీలు** ఏకమై దేశాన్ని దోచుకుంటున్నాయని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూర్ పట్టణ కేంద్రంలో చాకలి ఐలమ్మ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాలకుర్తి విజయభేరి సభకు ఏఐసీసీ కార్యదర్శి ప్రియాంక గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ జరిగే ఎన్నికల కురుక్షేత్రంలో ధర్మానికి, అధర్మానికి జరుగుతున్న యుద్ధంలో పాలకుర్తి ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించ కోవాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. తెలంగాణలో ప్రజలందరి కష్టాలు తీరాలంటే కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలన్నారు. మిగతా 2లో..






## గువ్వల బాలరాజు గెలుపునకు

### మాలమహానాడు డివిజన్, టీఆర్ఎస్ అధ్యక్షుడు ఆనంద్..

# ఆమ్రాబాద్‌లో విస్తృత ప్రచారం



ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) –చారకొండ వెంకటేష్ నవంబర్ 24:

**అచ్చంపేట నియోజకవర్గం** అమ్రాబాద్ మండల పరిధిలోని వెంకటేశ్వర బావి, తుర్కపల్లి, మన్ననూర్, మాచారం జంగం రెడ్డిపల్లి ఎమిరెడ్డిపల్లి గ్రామాలలో మాల మహానాడు డివిజన్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బిసామళ్ళ ఆనంద్ విస్తృతంగా ప్రతి గడప గడప తిరుగుతూ తాజా మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు గెలిపించాలని ఓటరు మహాశయులను కోరారు. ఎన్నికల ప్రచారంలో శుక్రవారం ఆయా మిగతా 3లో..







# దేశాన్ని లూటీ చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్..

(మొదటిపేజీ తరువాయి..)

ప్రజలు అర్థం చేసుకుని కష్టపడి పనిచేసే నాయకులను గెలిపించ కోవాలన్నారు. సాధించుకున్న తెలంగాణ ఓదొర చేతిలో బందీ అయిందన్నారు. ఎన్నికలు వచ్చినపుడు మాత్ర మే దొర ఫామ్ హౌజ్ నుండి బయటికి వస్తాడని, ఎన్నికలు అయిపోతే సామాన్య ప్రజానిక కష్టాల్లో ఏనాడు పాలుపం చుకోడని విమర్శించారు. మళ్లీ ఆదొర మాయ మాటలకు మోసపోతే మనం గోసపడతామన్నారు. ఇందిరమ్మ రాజ్యం తో తెలంగాణ రాష్ట్రంలో ప్రజారాజ్యాన్ని తెచ్చుకుందామన్నా రు. అరాచక శక్తులకు చెక్ పెట్టాలంటే యువత అండగా ఉండి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులపైనే ఈడీ, ఐటీ దాడులు జరుగుతున్నాయని, బీజే పీ, బీఆర్ఎస్ ధృవాల బందం అని, కాంగ్రెస్ పార్టీని అధికా రంలోకి రాకుండా చూస్తున్నారని విమర్శించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10 నుండి 11 సీట్లు, ఖమ్మంలో 9 కాంగ్రెస్ 1సీపీఐ మొత్తం పది సీట్లు గెలవబోతున్నామని జోస్యం చెప్పారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డబ్బుల తో రాజకీయం చేస్తున్నాడని.అతని జిమ్మిక్కులు ఇక్కడ పనిచే యవని, ప్రజలను నమ్ముకుని నిలబడిన యశస్విని రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుని దయాకర్ రావును పర్వతగిరి కి పంపాలన్నారు.కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన తర్వాత ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. అమరుల త్యా గాలు మరిచిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామ న్నారు. పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రజ లు ఉత్సాహంగా ఉన్నారని పార్టీ గెలుపును ఎవరూ ఆపలేరన్నారు.నవంబరు 30న ఎన్నికలు 3న ఫలితాలు 9న కాంగ్రెస్ పార్టీ ఎల్బీ స్టేడియంలో ప్రమాణస్వీకారం చేయబోతున్నామన్నారు.

## పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్: తీన్మార్ మల్లన్న (కాంగ్రెస్ పార్టీ నాయకుడు)

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజలను మోసం చేస్తున్నాయే తప్ప వారికి ఉపయోగపడేవి కావని తీన్మార్ మల్లన్న అన్నారు. పాలకుర్తి విజయభేరి సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతులు చనిపోయేందుకే రైతు బీమా పథకం అని రైతు బ్రతకడానికి కాదన్నారు. బీఆర్ఎస్ ఈపథకంతో రైతులు చనిపోవాలని చూస్తుందని ఎద్దేవా చేశారు. రైతు బంధు సొమ్మును ప%శీ%డుగలు, సంవత్స రం చివరలో, సంక్రాంతికి విడుదల చేస్తూ ఆ డబ్బులన్నీ వైన్స్ షాపులకు వెళ్లే విధంగా పథకాలు ఉన్నాయన్నా తెలంగాణలో ఇంటింటికి నల్లాల పేరుతో మంత్రి దయాకర్ రావు మోసం చేశాడని,రాష్ట్రంలోని ఏ గ్రామంలో కూడా ప్రతి రోజు త్రాగునీరు రావడం లేదని, వైన్స్ లు మాత్రం ఉదయం 10గంటలకే తెరిచి ప్రజలను నట్టేట ముంచుతు న్నారు. తెలంగాణలో ఏ ఒక్క నోటిఫికేషన్ కూడా అమలు చేయలేని కేసీఆర్ వైన్స్ షాప్ టెండర్ నోటిఫికేషన్ మాత్రం ముందుగానే వేసి కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని ఖజానాలో వేసుకుని కమీషన్లు తీసుకున్నారని విమర్శించారు. మంత్రి దయాకర్ రావు పంచాయతీ సెక్రెటరీలను బీరు సీసాలు







ఏరుకుని పంచాయతీలను నడపాలని అనడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ ప్రజలు పన్నుల రూపంలో చెల్లిస్తు మొత్తం నుండి కొంత భాగాన్ని వృద్ధులకు పించన్ల రూపంలో ఇస్తున్న పించన్లు ఇస్తున్న ఇంటికి పెద్ద కొడుకుగా చెప్పుకో వడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణలో ఆడబిడ్డలు సారా దుకాణాలు నడపడం ఎక్కడా లేదని, కానీ కేసీఆర్ కూతరు కవిత లిక్కర్ స్కామ్ లో ఇరుకుందన్నారు..

## పాలకుర్తి ప్రజల రుణం తీర్చుకుంటా.. అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా: యశస్విని రెడ్డి (పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి)

పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసి ఈప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటానని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి అన్నారు. పాలకుర్తి విజయభేరి సభలో ఆమె మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా తన అత్త మామలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు నియోజకవర్గంలోని అన్ని మండ లాల్లో ప్రభుత్వ పాఠశాలలు, పేద ప్రజలకు మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రి నిర్మాణం, కమ్యూనిటీ హాల్స్, వైద్య సేవల కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో డాక్టర్ రాజేందర్ రెడ్డి ఉచిత సేవలు అందించారని, ప్రజలకు సేవ చేసేందుకు పదవులు అవసరం లేదని.నిరూపించుకున్న కుటుంబం మాదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరుగుతుం దన్నారు. రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మను, కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. గత15 సంవత్సరాలుగా నియోజకవర్గంలో ఉన్న దయాకర్ రావు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. ఈప్రాంత బిడ్డ అయిన ఝాన్సమ్మకు భార త పౌరసత్వం రాకుండా అడ్డుపడిన వ్యక్తి అని పౌరసత్వం రాకుండా ఆపగలిగాడు.. కానీ వారసత్వాన్ని ఆపలేకపోయారన్నారు. రాజకీయాల్లో మార్పు తీసుకురా వడానికి ఈప్రాంత బిడ్డగా మీ ముందుకు వచ్చానని ఎంతో మంది ఆత్మబలి దానాలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యోగ నోటిఫి కేషన్లు వేయకుండా యువతను మోసం చేశాడని 1200 మంది విద్యార్థులు, ఉద్యమకారులు యువత ఆత్మహత్యలు చేసుకుని సాధించుకున్న రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబంలో బందీ అయిందని, పదవులన్నీ ఆకుటు%శీ%బానికే అని, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ తన కుటుంబాన్ని మాత్రమే అభివృద్ధి చేసుకున్నాడే తప్ప రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. ఇచ్చిన హామీల్లో ఏఒక్క పథకాన్ని కూడా అమలు పర్చలేదని విమర్శించారు. నియోజకవర్గంలో మంత్రి దయాకర్ రావు బీసీ బందు, దళిత బందు. రైతు బీమా పేరుతో మోసం చేసేందుకు సిద్ధంగా ఉన్నాడని ప్రజలు నమ్మవద్దన్నారు.ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుకుం టున్నారని, పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజ యం ఖాయం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇన్చార్జి మానిక్ రావు రాక్రే, కర్ణాటక వైద్య శాఖ మంత్రి దినేష్ గుండూరావ్, టీజేఎస్ రాష్ట్ర నాయకుడు కోదండ రామ్, తీన్మార్ మల్లన్న.మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపీలు సిరిసిల్ల రాజయ్య, బలరాం నాయక్, కాకిరాల హరిప్రసాద్, ఎర్రబెల్లి స్వర్ణ, నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఇన్చార్జిలు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.









# గువ్వల బాలరాజు గెలుపునకు లింగాలలో విస్తృత ప్రచారం

- పల్లెలో ఘన స్వాగతం పలుకుతున్న జన ప్రభంజనం
- ప్రజలు ఆశీర్వదించి గెలిపించండి
- అచ్చంపేట అభివృద్ధికి బాటలు వేసి చూపిస్తా: గువ్వల

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ నవంబర్ 24:**

బీఆర్ఎస్ పార్టీ అచ్చంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు కోసం ప్రజలు జనసంతరంగా కదులుతూ అడుగడుగున బ్రహ్మరథం పలుకుతున్నారు. లింగాల మండలంలో శుక్రవారం ప్రచారం నిర్వహించడం జరిగింది. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు ఘనంగా పూల వర్షంతో స్వాగతిస్తూ, ఘన స్వాగతం పలుకుతున్నారు. ఎన్నికల ప్రచారంలో లింగాల మండల పరిధిలోని పద్మనపల్లి, చేన్నంపల్లి, ఏర్రపెంట, శ్రీరంగాపూర్, అవుసలికుంట గ్రామాలలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులతో కలిసి ప్రచారం టిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. కారు గుర్తుకే ఓటేద్దాం,



ప్రజలకు సంక్షేమాన్ని అందించే ప్రభుత్వాన్ని గెలిపిద్దాం అని, మరోసారి సీఎం కేసీఆర్ తో మీ అభ్యర్థి నైనా నన్ను గెలిపించాలని అభ్యర్థించారు. అభివృద్ధి అంటేనే తెలంగాణ అని, ప్రతి పల్లెలో సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందిస్తున్నామని వివరించారు. గత పాలకుల నిర్లక్ష్యంలో తెలంగాణ అన్ని విధాలుగా అభివృద్ధికి నోచుకోలేక వలస బాటలు పట్టే వారన్నారు. రాష్ట్రం సాధించుకున్న తర్వాత దిన దినంగా అభివృద్ధి చెందుతుందని వలసల బాట పట్టే మనము స్థానికంగా ఉండి పిల్లాపాపలతో హాయిగా జీవిస్తున్నారని తెలిపారు. అవుసలికుంట గ్రామానికి ప్రచారానికి వెళ్ళిన సందర్భంగా ఘన స్వాగతం పలికారు. అచ్చంపేట నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదించు గెలిపించాలని ప్రార్థించారు. ఆ ట్రిక్ సాధించడంతోపాటు అచ్చంపేట అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా ఓటర్లకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాపతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సకల జనులకు అండ.. బీజేపీ జెండా..

- పట్టణ కేంద్రంలో బీజేపీ విస్తృత ప్రచారం

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 24:**

బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగా రాం మోహన్ రెడ్డి గెలుపు కోరుతూ ఈరోజు తొర్రూర్ పట్టణంలో 14,15 వార్డుల్లో బీజేపీ ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో హుబ్లీ ధార్వాడ్ ఎమ్మెల్యే టి.మహేష్ ముఖ్య అతిథిగా హాజరై బీజేపీ అభ్యర్థి లేగా రాంమోహన్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమగ్రాభివృద్ధి బీజేపీ తోనే సాధ్యం అని, తెలిపారు.ప్రదాని మోడీ తెలంగాణ లో బీసి ని ముఖ్యమంత్రి చేస్తామని హామీ ఇచ్చారు అని, గిరిజనులకు సమ్మక్క సారలమ్మ వద్ద గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు , ఎస్సీ వర్గీకరణ సమస్య పరిష్కారం వంటి హామీలు ప్రజల్లో బీజేపీ పట్ల అపారమైన నమ్మకం విశ్వాసం పెరిగింది అని తెలిపారు.సబ్బండ వర్గాల అభ్యున్నతికి బీజేపీ మేనిఫెస్టో లో పొందుపరచడం జరిగింది. అని, తెలిపారు.బీజేపి అభ్యర్థి లేగా రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి బీజేపీ తోనే సాధ్యం అని తెలిపారు.తొర్రూర్ పట్టణం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే బీజేపీ తోనే సాధ్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ , జిల్లా అధికార ప్రతినిధి 15వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్ ,ఎస్సీ మోర్చా మహబాద్ పార్లమెంటు ఇంచార్జీ అలిసేరి రవిబాబు, అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్,కాగు నవీన్ ,నూకల నవీన్, శ్రీనాథ్, మహిళా మోర్చా అర్బన్ అధ్యక్షురాలు పల్లె రజిత , జనసేన నాయకులు వెల్తూరి నగేష్ కొండ్లె ఉమేష్ జలగ%శీ% శివ తదితరులు పాల్గొన్నారు.

# గువ్వల బాలరాజు గెలుపునకు అమ్రాబాద్‌లో విస్తృత ప్రచారం

(మొదటిపేజీ తరువాయి..)



గ్రామాలలో పర్యటించి ప్రతి గడపగడపకు తిరుగుతూ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు గెలిస్తే అచ్చంపేట అభివృద్ధి అద్భుతంగా జరుగుతుందని ఓటర్లతో తెలిపారు. అదేవిధంగా వెంకటేశ్వరబావి గ్రామంలో జిపిఆర్ ట్రస్ట్ చైర్మన్ గువ్వల అమల ప్రచారంలో పాల్గొనడంతో పాటు ఆమెకు మద్దతుగా ఆనంద్ ప్రచారంలో పాల్గొన్నారు. అదేవిధంగా గడచిన పది సంవత్సరాలు సీఎం కేసీఆర్ నేతృత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరాలని, మన రాష్ట్రానికి దిశా దశ నేత ఉంటేనే మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అచ్చంపేట నియోజకవర్గం కాంగ్రెస్ హయాంలో అన్ని విధాలుగా వెనుకబడి ఉండేదని, మన యువ నాయకుడు గువ్వల బాలరాజు వల్ల ప్రతి పల్లె పల్లె అభివృద్ధి పథంలో దూసుకుపోయిందన్నారు. అచ్చంపేట మరింత అభివృద్ధి జరగాలంటే ముచ్చటగా మూడుసార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడ్డ గువ్వల బాలరాజు మన ఓటుతో అత్యధిక మెజార్టీతో గెలిపించి తీరాలన్నారు. ఈనెల 30వ. తేదీన కారు గుర్తుకు ఓటు వేసి హ్యాట్రిక్ విజయంతో కేసిఆర్ కు కనుకాగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ తో పాటు అమ్రాబాద్ సోషల్ మీడియా అధ్యక్షుడు రామచంద్రయ్య, మాజీ డిప్యూటీ సర్పంచ్ చంద్రయ్య, మద్దిమడుగు దేవస్థానం కమిటీ డైరెక్టర్ మల్లేష్, మంతటి వెంకటరమణ, అంజి, గురువయ్యలతో పాటు మరి కొంతమంది పార్టీ నాయకులు పాల్గొన్నారు.

